

తిరుపతి జూకు బెంగాల్ టైగర్స్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం) తిరుపతి శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాల(ఎస్వీ జూపార్క్)కు కొత్త వంశపు జాతికి చెందిన బెంగాల్ టైగర్స్‌ను అధికారులు తీసుకొచ్చారు. 2 సంవత్సరాల 2 నెలలు, 8 సంవత్సరాల 2 నెలలు వయసున్న జంట బెంగాల్ టైగర్స్ అనిమల్ ఎక్స్ చేంజ్ లో భాగంగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం లక్నో నుండి నవాబ్ వాజిద్ అలీషా ప్రాణి ఉద్యాన్ నుండి తిరుపతి శ్రీ వెంకటేశ్వర జంతుప్రదర్శనశాలకు తీసుకువచ్చినట్టుగా జూ క్యురేటర్ సెల్వం చెప్పారు. రెండు వారాల పాటు బెంగాల్ టైగర్స్ ను క్వారంటైన్ లో వుంచి తర్వాత సందర్శకులకు చూపిస్తామన్నారు. వీటితో కలిపి ఎస్వీ జూలో బెంగాల్ టైగర్ల సంఖ్య ఏడుకు చేరింది. రానున్న రోజుల్లో శ్రీ వెంకటేశ్వర జంతు ప్రదర్శనశాలలో మరిన్ని కొత్త జాతి జంతువులు, కొత్త వంశపు జాతులను తీసుకు రావడానికి కషి చేస్తామని సెల్వం తెలిపారు.

సిద్దుల రవిని అరెస్టు చేయాలి

ఇళ్ల స్థలాల పోరాట కమిటీ డిమాండ్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అధికారుల నిర్లక్ష్యంతోనే కరకంబాడి గ్రామపంచాయతీలో సిద్దుల రవి భూ బకాసురుడి అవతారమెత్తి ఏకంగా ప్రభుత్వానికి సంబంధించిన కొండను తనదని ప్రచారం చేస్తున్నాడని, వాస్తవానికి కరకంబాడి గ్రామ లెక్కదాఖలా సర్వేనెంబర్ 153/1 లోని గుట్ట ప్రాంతం ప్రభుత్వానికి సంబంధించిందని ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కార్యదర్శి రాజశేఖర్ స్పష్టం చేశారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇల్లు లేని పేదలకు జగనన్న ఇంటి పట్టాలు ఇచ్చి స్థలాలు మాత్రం చూపలేదని, పేదలు ఇళ్ల స్థలాలు దక్కించుకోవడానికి కరకంబాడి గ్రామపంచాయతీ పరిధిలోని 153/1 సర్వేనెంబర్ లో గల ప్రభుత్వ భూమిలో పేదలు గత నెల 26 నుండి భూ పోరాటానికి సిద్ధమయ్యారన్నారు. పేదలు స్థలాలు ఇవ్వాలని భూ పోరాటం చేస్తుంటే, రెవిన్యూ యంత్రాంగాన్ని తన చేతిలో పెట్టుకుని తాను చేస్తున్న ఆగడాలపై కాకుండా న్యాయబద్ధంగా ఇళ్ల స్థలాల కోసం పోరాటం చేస్తున్న వారిని ఇబ్బందులకు గురి చేయడం మంచి పద్ధతి కాదన్నారు. ఇన్నేళ్లుగా సిద్దుల రవి ఈ గుట్ట తనదేనని చెప్పుకుంటూ గుట్టలోని మట్టి, రాళ్లను అమ్ముకుని 2వేల కోట్లకు పైగా వెనకేసాడన్నారు. తిరుమల

మాట్లాడుతున్న ఇళ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు

కొండల్లో మొదటి కొండగా పేరుగాంచిన ఈ కొండను చదును చేసి తనది అన్నట్టుగా నమ్మించి క్రయవిక్రయాలు చేస్తున్నారన్నారు. సిద్దుల రవి యదేచ్ఛగా భూ అక్రమాలకు పాల్పడుతున్నా అతనిపై చర్యలు తీసుకోలేదన్నారు. వాస్తవానికి సిద్ధుల రవి పేరుతో రెవెన్యూ రికార్డుల్లో రెండు ఎకరాల 60 సెంట్లు భూమి మాత్రమే ఉందన్నారు. 20 ఏళ్లుగా ప్రభుత్వానికి, సిద్ధుల రవికి 153/1లోని భూమిపై వాజ్యం నడిచిందని, సిద్దుల రవి కోర్టుకు సమర్పించిన పత్రాలు కల్పించబడినవని గుర్తించిన కోర్టు వారు సిద్దుల రవిపై కేసులు నమోదు చేయాలని సూచించినా అధికారులు ముందడుగు వేయడం లేదన్నారు. దీంతో సిద్దుల రవి నియంతలాగా వ్యవహరిస్తూ పేదలు చేస్తున్న న్యాయమైన భూ పోరాటానికి అవాంతరాలు సష్టిస్తున్నాడన్నారు. పేదలకు స్థలాలు మంజూరు చేసే వరకూ ఇళ్ల స్థలాల పోరాట కమిటీ సిపిఎం ఆధ్వర్యంలో పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల స్థలాల పోరాట కమిటీ కార్యదర్శి సత్యశ్రీ, కమిటీ సభ్యులు సెల్వం, కుమారి, పవిత్ర, పార్వతి, రుక్కు, మస్తానీ, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

కరకంబాడి ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించండి

కలెక్టర్‌కు అఖిలపక్షం వినతి

రేణిగుంట మండలంలోని కరకంబాడి పంచాయతీలో జగనన్న పట్టాలు పొంది స్థలాలు చూపకుండా ఉన్న పేదలు సర్వేనెంబర్ 153/1 లో గుడిసెలు వేసుకొని ఉన్నారని వారి సమస్యపై చొరవ తీసుకొని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ను సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, టిడిపి నాయకులు నరసింహయాదవ్ కోరారు. ఈ మేరకు వినతి పత్రాన్ని సమర్పించారు. జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వెంటనే అర్హుల జాబితాను ప్రకటించి వారందరికీ స్థలాలు చూపాలని శ్రీకాళహస్తి ఆర్డిఓ ను ఆదేశించారు. ఆలస్యం చేయడం తగదని హెచ్చరించారు.

విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం

శాస్త్రీయ అవగాహనతో మూఢనమ్మకాలకు చెక్

జెవివి రాష్ట్ర విజ్ఞాన కళాయాత్ర ప్రదర్శనలు

ప్రజాశక్తి - తిరుపతి సిటి

మూఢవిశ్వాసాల వల్ల జరిగే అనర్ధాలను పాటలు, నృత్యాలు, చిరు నాటిక రూపాల్లో కళాకారులు ప్రదర్శించి శాస్త్రీయ అవగాహన కల్పించే ప్రయత్నం చేశారు. జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రాష్ట్ర విజ్ఞాన కళాయాత్ర ఫిబ్రవరి 5న శ్రీకాకుళంలో ప్రారంభమై బుధవారం తిరుపతి ముత్యాలరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుంది. విజ్ఞాన వినోద, మ్యూజిక్ కళా ప్రదర్శనలతో విద్యార్థులను ఉర్రూతలూగించారు. శాస్త్రీయ అవగాహన, పర్యావరణ రక్షణ, అందరికీ సమాన విద్యావకాశం తదితర సమస్యలపై చక్కని కళారూపాలు ప్రదర్శించారు. దొంగ స్వాముల బండారం బట్ట బయలు చేసే శ్రీ రాములు మేజిక్ ప్రదర్శన విద్యార్థులను ఉర్రూతలూగించింది. ఈ కార్యక్రమం రాష్ట్ర విజ్ఞాన వేదిక అధ్యక్షులు మురళీధరన్ - త్రిమూర్తులు, జిల్లా అధ్యక్షుడు చెంగయ్య, రఫీ ఆధ్వర్యంలో జరిగింది. అతిథులు ఎంఇవో బాలాజీ, ప్రముఖులు టెంకాయల దామోదరం, రోటరి రాజకుమార్, నారాయణ, నాగార్జున, వెంకట రమణ పాల్గొన్నారు. బహుమతులను, ప్రసంశ పత్రాలను అందజేశారు.

స్వార్థ రాజకీయాలకు ఆలయాలను వాడుకోవద్దు: గంగమ్మ గుడి చైర్మన్

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

తమ స్వార్ధ రాజకీయ ప్రయోజనాల కోసం తెలుగుదేశం పార్టీకి చెందిన నాయకులు తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ ఆలయాన్ని వాడుకోవడం దురదష్టకరమని గంగమ్మ గుడి చైర్మన్ కట్టా గోపియాదవ్ అన్నారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వందల ఏళ్ల చరిత్ర కలిగిన తిరుపతి నగర పరిధిలోని ఆలయాలు శిధిలావస్థకు చేరుతుండడం గమనించిన స్థానిక ఎమ్మెల్యే, టిటిడి చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి రాతి కట్టడాలతో ఆలయ పునర్నిర్మాణాలు చేయిస్తూ భావితరాలకు ఈ ఆలయాల సంపదను అందించడానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రతిపక్ష టిడిపి నాయకులు విమర్శించడం మంచి పద్ధతి కాదన్నారు. మూడేళ్లకోసారి సాధారణ ఆడిట్ చేస్తారన్న విషయం కూడా తెలియని మాజీ చైర్మన్ ఆర్ సి మునికష్ణ గంగమ్మ ఆలయం గురించి విమర్శలు చేయడం సిగ్గుచేటన్నారు. కార్యక్రమంలో వేశాలమ్మ గుడి చైర్మన్ విజయ్ కుమార్, వెంకటేశ్వరరావు, అంకాలమ్మ గుడి చైర్మన్ లక్ష్మయ్య, తాళ్లపాక గంగమ్మ గుడి చైర్మన్ సద్దా బాబుయాదవ్ పాల్గొన్నారు.

తుడ విసి గా వెంకటనారాయణ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి -తిరుపతి టౌన్

తిరుపతి అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వైస్ చైర్మన్ గా వెంకటనారాయణ బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ వీసీగా ఉన్న హరికష్ణ టీటీడీకి బదిలీ అయ్యారు. విసిగా బాధ్యతలు చేపట్టిన వెంకటనారాయణ తుడాలో సెక్రటరీగా పనిచేసేవారు. రాష్ట్ర ప్రభుత్వము వెంకటనారాయణను తుడా విసి గా నియమిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో వి సీ గా బాధ్యతలు తీసుకున్నారు. తుడా పరిధిలో ఉండే అన్ని గ్రామాల అభివద్ధికి ప్రాధాన్యత ఇస్తానని చెప్పారు.



శ్రీ మేధా ఫ్యాషన్స్‌ను ప్రారంభించిన మేయర్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

తిరుపతి నగరంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ మేధా ఫ్యాషన్స్ ను నగర మేయర్ డాక్టర్ శిరీష బుధవారం ప్రారంభించారు. స్థానిక దొడ్డపురం వీధిలో ఏర్పాటు చేసిన ఆ షో రూమ్ వద్ద ఆమె విలేకరులతో మాట్లాడుతూ తిరుపతి నగరంలో సరికొత్త సాంకేతిక పరిజ్ఞానంతో, అతివలు మెచ్చే ఆకర్షణీయమైన ఎంబ్రాయిడర్, బ్లౌజులు స్టిచ్చింగ్ చేసి అందించేందుకు శ్రీ మేధా ఫ్యాషన్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. మహిళలు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆ సంస్థ అధినేతలు సౌజన్య, మోహన్ కుమార్ మాట్లాడుతూ తిరుపతి నగరంలో మొట్టమొదటిసారిగా ఎంబ్రాయిడింగ్ మిషన్, బ్లౌజ్ లేజర్ పెట్రాన్ కటింగ్ యంత్రం, స్టీమ్ ఐరన్, సారీ పాలీసింగ్ అండ్ డ్రైవాష్ మిషన్ వంటి సరికొత్త సాంకేత పరిజ్ఞానంతో గల పరికరాలను ఒకే చోట ఏర్పాటు చేసిన మొట్టమొదటి షోరూం తమదని తెలిపారు. మగువలు బట్టల పై తమకు నచ్చిన ఫోటోలను దారాలు ద్వారా చిత్రించుకునే సౌలభ్యం తమ వద్ద ఉందన్నారు. దీనిని యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డ్రగ్ ఇన్స్పెక్టరు రుతు, డాక్టర్ రితేష్, శశిధర్ తదితరులు పాల్గొన్నారు.

18-20 తేదీల్లో వీఆర్ఏల రిలే దీక్ష

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి

గ్రామ రెవెన్యూ సహాయకుల(వీఆర్ఏలు) సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సిఐటియు ఆధ్వర్యంలో ఈ నెల 18, 19, 20వ తేదీల్లో విజయవాడ వేదికగా చేపడుతున్న రిలే దీక్షలను జయప్రదం చేయాలని వీఆర్ఏల సంఘం జిల్లా కార్యదర్శి సుబ్బయ్య పిలుపునిచ్చారు. స్థానిక సిఐటియు కార్యాలయంలో బుధవారం వీఆర్ఏల సంఘం నాయకులు సమావేశమయ్యారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ కార్యకలాపాలు సాగించడంలో గ్రామ రెవెన్యూ సహాయకులదే కీలక పాత్రనీ, అయితే వారికిచ్చిన హామీలను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం విస్మరించడం అన్యాయమని వాపోయారు. వీఆర్ఏల చేత గొడ్డు చాకిరీ చేయించుకుంటూ వారికి కనీస వేతనం రూ.15 వేలు ఇవ్వమని కోరితే జగన్ ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తుందంటూ సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంగేరి పుల్లయ్య మండిపడ్డారు. వీఆర్ఏలను రెగ్యులర్ చేయాలని కోరారు. వీఆర్ఏల సంఘం నాయకులు చుక్కల కష్ణయ్య, అంకయ్య, శిరీష, రామ్మూర్తి, సిఐటియు జిల్లా కార్యదర్శి పెనగడం గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

త్వరలో సెట్స్ పైకి 'ఎ ట్రూ లవర్స్' మూవీ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం):

ప్రేమ పెళ్లి తర్వాత వివాహ దాంపత్యం ఎలా సాగుతుందో అనే అంశంపై రూపుదిద్దుకుంటున్న ' ఎ ట్రూ లవర్స్ ' మూవీని త్వరలో సెట్స్ పైకి తీసుకు వస్తున్నట్లు చిత్ర దర్శకుడు గోపి తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చిత్ర యూనిట్ సభ్యులు పాల్గొని మాట్లాడారు. ఈ చిత్రం షూటింగ్ హైదరాబాద్, తిరుపతి పరిసర ప్రాంతాలలో చిత్రీకరిస్తున్నామన్నారు. చిన్న తరహా సినిమాలకు నేడు మంచి ఆదరణ లభిస్తోందని, ప్రేక్షకులు ఎ ట్రూ లవర్స్ చిత్రాన్ని ఆదరించాలని కోరారు. మూవీ సంగీత దర్శకులు బిఎం కష్ణ, నటి మాధవి పాల్గొన్నారు.

క్షత్రియ భవనానికి నేడు భూమిపూజ

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

క్షత్రియ సామాజిక వర్గ ప్రజలు తిరుపతి సందర్శనార్థం వచ్చినప్పుడు, విశేష కార్యక్రమాలు నిర్వహించేందుకు, నిరుద్యోగ యువత మరింత స్కిల్ పెంచుకోవడానికి వీలుగా అన్ని హంగులతో క్షత్రియ భవనం నిర్మించ తలపెట్టామని రాష్ట్రీయ క్షత్రియ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు సూరప్ప శివరామరాజు, రాష్ట్ర అధ్యక్షులు బలరామరాజు తెలిపారు. బుధవారం తిరుపతి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ తిరుపతి-బెంగళూరు హైవే సమీపంలోని తూకివాకం బ్రిడ్జ్ వద్ద క్షత్రియ భవనం నిర్మాణానికి గురువారం భూమి పూజ చేస్తున్నామన్నారు. ఈ భూమి పూజ కార్యక్రమానికి మాజీ ఎంపీ డాక్టర్ గోకరాజు గంగరాజు, రీవా యూనివర్సిటీ క్యాన్సర్ డాక్టర్ పి.శ్యామరాజు, విజయనగరం శాసనమండలి సభ్యులు సూర్యనారాయణ రాజు తదితరులు హాజరవుతారన్నారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు రాజు, వెంకటరాజు పాల్గొన్నారు.

ఆగని ఏనుగుల దాడులు

రైతుల్లో వీడని భయాందోళన

ప్రజాశక్తి -రామచంద్రపురం (చంద్రగిరి)

తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలోని శేషాచల అటవీ సమీప ప్రాంతాలలో ఏనుగులు బీభత్సం సృష్టిస్తున్నాయి. మండలంలోని చిన్న రామాపురం పంచాయతీ పరిధిలో ఉన్న యల్లంపల్లి, మూలపల్లి, కొండ్రెడ్డి కండ్రిగ గ్రామాలలో అర్ధరాత్రి పంట పొలాల పై పడి ధ్వంసం చేశాయి. పొలం దగ్గర కాపలా ఉన్న మనోహర్ రెడ్డి పై అకస్మాత్తుగా దాడి చేశాయి. తటిలో ప్రాణాపాయం నుంచి రైతు తప్పించుకున్నాడు. తీవ్రంగా గాయపడిన రైతును అటవీ శాఖ అధికారులు తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించారు.గత 20 రోజులుగా తరచూ రాత్రిళ్ళు సుమారు 17 ఏనుగుల గుంపు పంట పొలాలపై పడటంతో చేతికి అంది వచ్చిన పంట చేజారిపోతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏనుగుల దాడులు భరించలేకపోతున్నామని ఎప్పుడు ఏ

వైపు నుంచి దాడి చేస్తాయోనని ఆందోళన వ్యక్తం చేశారు. అటవీశాఖా అధికారులు వారి సిబ్బంది 21మంది వారి ప్రయత్నం వారు చేస్తున్నా ఫలితం లేకుండా పోతుందని చెప్పారు. రైతులు గ్రామం వదిలి వెళ్లడం తప్ప మరో మార్గం కనిపించడం ఏదని వాపోతున్నారు. వైసిపి ఎంఎల్ఎ అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నదాతలను పరామర్శించారు.

జర్నలిస్టు ఇళ్లస్థలాల భూమి గుర్తింపు వేగవంతం : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల కొరకు భూమిని గుర్తించే పనులను వేగవంతం చేయాలని సంబంధిత రెవెన్యూ అధికారులను జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీ శ ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో తిరుపతి, శ్రీకాళహస్తి ఆర్డీవోలు, జిల్లా జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులతో, సంబంధిత అధికారులతో జిల్లా స్థాయి కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన జర్నలిస్ట్‌ల ఇళ్ల స్థలాల కొరకు భూమిని గుర్తించి రానున్న శనివారం నాటికి నివేదికలు అందించాలని ఆర్డీఓలను ఆదేశించారు. జిల్లాలో కమిషనర్ సమాచార పౌర సంబంధాల శాఖ ప్రాథమిక పరిశీలన పూర్తి అయి ఆన్లైన్లో అందుబాటులో ఉన్న 590 మంది జర్నలిస్టుల జాబితాను సంబంధిత రెవెన్యూ డివిజనల్, మండల రెవెన్యూ అధికారులు వారి లాగ్ ఇన్ నందు వెరిఫై చేసే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల గుర్తింపు, కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో తిరుపతి శ్రీకాళహస్తి ఆర్డీవోలు నిశాంత్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, కమిటీ కన్వీనర్ సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, జర్నలిస్ట్ హౌసింగ్ కమిటీ సభ్యులు శుక్లా, మోహన్ ప్రసాద్, లక్ష్మీ కాంత్ పాల్గొన్నారు.

ఎన్నికల వ్యయానికి ప్రత్యేక అకౌంట్ తప్పనిసరి : కలెక్టర్

ప్రజాశక్తి - తిరుపతి టౌన్

ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాల మేరకు రానున్న సార్వత్రిక ఎన్నికల్లో పాల్గొనే అభ్యర్థులు ఎన్నికల వ్యయం కొరకు ప్రత్యేక బ్యాంకు అకౌంట్, చెక్ బుక్ లను నామినేషన్ వేసే ముందు రోజు లోపు తప్పక కలిగి ఉండాలని, నిష్పాక్షికంగా ఎన్నికలు నిర్వహించడానికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలిపారు. బుధవారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు రాజకీయ పార్టీల ప్రతినిధులతో, ఈ ఆర్ ఓ లతో కలసి ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ- 2024 తుది జాబితా అభ్యంతరాలపై, ఎన్నికల సన్నద్ధతపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈఆర్ఓ రవిశంకర్ రెడ్డి, నిశాంత్ రెడ్డి పాల్గొన్నారు.

కేవీబీ పురం ఈఆర్ఓపై సిపిఎం ఫిర్యాదు

సత్యవేడు నియోజకవర్గం కెవిబి పురం మండలంలోని 112 పోలింగ్ స్టేషను రాయిపేడు నందు 50 మంది చనిపోయిన, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన ఓటర్లులను తొలగించమని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి జనార్ధన్ డిసెంబర్ నెలలో ఈఆర్ఓపై ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని, అతనిపై చర్యలు తీసుకోవాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ లక్ష్మీశ స్పందిస్తూ వెంటనే నోటీసు పంపించి తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

నల్లబ్యాడ్జీలతో ఉద్యోగుల జెఎసి నిరసన

ప్రజాశక్తి - రామచంద్రాపురం/చంద్రగిరి

ఏపీలో ప్రభుత్వ ఉద్యోగులకు ఇవ్వాల్సిన వివిధ రకాల బకాయిలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వ ఉద్యోగుల సంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం అన్ని ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగులు భోజన విరామ సమయంలో చంద్రగిరి, రామచంద్రపురం తహసిల్దార్ కార్యాలయాల ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 12వ పి ఆర్ సి లో మధ్యంతర భతి (ఐ.ఆర్) 30శాతం తక్షణమే చెల్లించాలని, పెండింగ్‌లో ఉన్న రెండు కొత్త డి.ఏ లు తక్షణమే విడుదల చేయాలన్నారు. టీచర్ల అప్రంటిస్ విధానం రద్దుచేయాలన్నారు.

పాకాలలో.. పెన్షనర్ అసోసియేషన్ సంఘం నాయకులు నల్లబ్యాడ్జీలతో ప్రభుత్వ పాఠశాల వద్ద నిరసన తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహ్మద్ రఫీ, కొండారెడ్డి జయచంద్ర, బహుజన టీచర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు ఆంజనేయులు పాల్గొన్నారు.

అమరావతి ఐఐటి అకాడమీ విజయ దుందుభి

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

అమరావతి ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు జెఈఈ మెయిన్స్లో అత్యధిక ఫలితాలు సాధించి విజయకేతన్ ఎగరవేశారని ఆ సంస్థల చైర్మన్ బివి కష్ణారెడ్డి పేర్కొన్నారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డులోని ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ ఫలితాలలో తమ విద్యార్థులు టి మనదీప్ రెడ్డి 99.56, పరంధామన్ గోకుల్ 99.45, కే దర్శిని గణపతి శెట్టి నిశ్చల 99.42, పి తేజేష్ 99.33, షేక్ హాఫీఫా 99.31, చెరుకు కీర్తికేయన్ రెడ్డి 98.11 ఎల్ చందు 98.06 శాతం మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించారన్నారు. వారితో పాటు 28 మందికి పైగా విద్యార్థులు 95 శాతనికి పైగా మార్కులు పొంది సత్తా చాటారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆ విద్యాసంస్థల డైరెక్టర్ పార్థివ్ రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

శ్రీధర్స్ అకాడమీ సత్తా

ప్రజాశక్తి - తిరుపతి సిటీ

తిరుపతి ఎ.ఐ.ఆర్. బైపాస్ రోడ్ లోని శ్రీధర్స్ అకాడమీ విద్యార్థులు జేఈఈ మెయిన్స్ ఫేస్ వన్ 2024 ఫలితాలలో జాతీయ స్థాయిలో అత్యుత్తమ శాతం మార్కులతో సత్తా చాటారని ఆ విద్యా సంస్థ చైర్మన్ మద్దినేని శ్రీధర్ తెలిపారు. బుధవారం అయిన విలేకరులతో మాట్లాడుతూ తమ విద్యార్థులు వి. సిద్ధార్థ రెడ్డి 99.28, రిషిధర్ రెడ్డి 98.01, కే హర్షవర్ధన్ రెడ్డి 97.76, పి. జగత్ కుమార్ 97.48, లిషిత 96.63, వంశీకష్ణ రెడ్డి 96.54, వి. నిషిత 95.43, అజయ్ కుమార్ 92.62, వి. జై ఆదిత్య 90.27 శాతం మార్కులతో అత్యుత్తమ ఫలితాలు సాధించారని, వీరితోపాటు 53 మంది విద్యార్థులు 85 శాతం పైబడి మార్కులు సాధించారని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు.

శ్రీచైతన్య ప్రభంజనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జెఈఈ మెయిన్స్ లో తిరుపతికి చెందిన శ్రీచైతన్య విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో జాతీయ స్థాయిలో విజయ ప్రభంజనం సష్టించారని ఆ విద్యాసంస్థల ఏజీఎం బీవీప్రసాద్ తెలిపారు. స్థానిక గాంధీ రోడ్ లోని సంస్థ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జెఈఈ మెయిన్స్ ఫలితాలలో తమ విద్యార్థులు దివ్యకీర్తి 99.56, ఎ.ప్రేమానందరెడ్డి 99.48, వై ఎల్ కుమార్ రెడ్డి99.47, ఏ తేజస్వి 99.46, ఎంవీ స్వామిబాబు 99.44, పీఎన్ జయచంద్ర 99.36, జి.గణేష్ కుమార్ రాజు 99.23, జి. యశ్వంత్ సాయి 99.11, పీఎస్ చరణ్ రెడ్డి 99.07 శాతం మార్కులతో ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. వీరితో పాటు 48 మంది విద్యార్థులకు 98 శాతం కు పైగా, 76 మందికి 95 శాతం పైగా, 167 మంది విద్యార్థులు 90 శాతంకు పైగా మార్కులు సాధించి జయకేతనం ఎగురవేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డీన్లు కేఎల్ జి ప్రసాద్, రామమోహన్ రావు, బి సంపత్ కుమార్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అభినందించారు.

'ఎలెన్' ప్రతిభ

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

జేఈఈ మెయిన్స్ తొలి విడత ఫలితాలలో తిరుపతిలోని ఎలెన్ కెరియర్ ఇనిస్టిట్యూట్ ప్రైవేట్ లిమిటెడ్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యుత్తమ శాతం స్కోర్ సాధించినట్లు ఆ సంస్థ సెంటర్ హెడ్ డాక్టర్ దెందుకూరి శ్రీఫణి తెలిపారు. స్థానిక ఎయిర్ బైపాస్ రోడ్డు లోని ఆ కళాశాల ప్రాంగణంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జెఈఈ ఫలితాలలో తమ విద్యార్థులు కొండూరు శశిధర్ 99.99, ఎన్ దీక్షిత 99.82, సూరజ్ ఎస్ కామత్ 99.77, పాలపర్తి దినేష్ 99.32 శాతం మార్కులు సాధించినట్లు తెలిపారు. వీరితోపాటు జేఈఈ మెయిన్స్ కి హాజరైన తమ 184 విద్యార్థుల్లో 78 మంది పైబడి విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ పరీక్షకు అర్హత సాధించారని తెలియజేశారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన జెసి

ప్రజాశక్తి -వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి పట్టణంలోని విశ్వోదయ డిగ్రీ కళాశాలలో జిల్లా రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ శుభం బన్సన్ బుధవారం అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గ ఆరు మండలాల అధికారులతో ఓటర్ల జాబితాపై అవగాహన, మార్పులు చేర్పులపై ఫిర్యాదులను తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో సమస్యలు వున్నా ఒకే పేరుతో రెండు ఓట్లు ఉన్నా, మృతుల పేర్లు తొలగించుకున్నా వాటిని క్షుణ్ణంగా పరిశీలించి ఆ గ్రామ వార్డులలో స్థానికుల వద్ద విచారించి ఫిర్యాదుదారుల నుండి ఫిర్యాదులు స్వీకరించి క్షుణ్ణంగా పరిశీలించిన చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం విశ్వోదయ కళాశాల వద్ద స్ట్రాంగ్ రూములను, పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గూడూర్ డిఎస్పి సూర్యనారాయణ రెడ్డి, వెంకటగిరి సీఐ సంగమేశ్వర రావు , ఏఈ బాబు, ఎలక్షన్ డిటి యువ రాజా పాల్గొన్నారు.

లెప్రసీపై అవగాహన

ప్రజాశక్తి -కెవిబి పురం: కెవిబిపురం మండల కేంద్రంలో ప్రజలకు కుష్టు వ్యాధి పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి కటారి కుమార్ మాట్లాడుతూ చర్మంపై స్పర్శ లేని మచ్చలు, మందమైన మెరిసే జిడ్డు గల చర్మం, బత్తాయి తొక్క లాగా ఉండడం, చెవులపై, వీపుపై, ఎదపై నొప్పిలేని బొడిపెలు, కనుబొమ్మలు, కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, కాళ్లు, చేతులు తిమ్మిర్లు వంటి అనుమానిత లక్షణాలు ఉంటే వెంటనే ఆశా కార్యకర్తలకు చూపించి సలహాలు తీసుకోవాలని తెలిపారు. కుష్టు వ్యాధి నివారణకు ఉచితంగా యండిటి మందులను పంపిణీ చేస్తున్నామన్నారు. కుష్టు వ్యాధి రహిత ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయ, వైద్య సిబ్బంది , ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి

ప్రజాశక్తి- బుచ్చినాయుడు కండ్రిగ: మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలని మండల రెండవ విద్యాశాఖ అధికారి మునిసుబ్రహ్మణ్యం ఆదేశించారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ శుద్ధ మిట్ట గిరిజన కాలనీ ఎంపిపి పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు ఆధ్వర్యంలో మధ్యాహ్నం భోజనాన్ని, బుధవారం చేసిన పొంగలి, కోడి గుడ్డు కుర్మా రుచి చూచి వాటిపై సలహాలు సూచనలు ఇచ్చారు. విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు నాణ్యమైన కూరగాయలతో రుచికర భోజనం అందించాలన్నారు.

అతిథి అధ్యాపకులకు ఆహ్వానం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీజీ స్థాయి విద్యార్థులకు బొటనీ, బయోటెక్నాలజీ సబ్జెక్టు బోధించేందుకు అతిథి అధ్యాపకులను ఆహ్వానిస్తున్నామని ఆ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సంబంధిత సబ్జెక్టులో పీజీ పూర్తిచేసి ఆసక్తి కలిగిన విద్యార్థులు ఒరిజినల్ మార్క్ లిస్ట్, సర్టిఫికెట్లతో కళాశాలలో ఈ నెల 16వ తేదీ ఇంటర్వ్యూకు హాజరు కావాలని తెలిపారు. పీజీ తో పాటు యూజీసీ – నెట్ ఏపి– నెట్ పీహెచ్‌డీ కలిగిన వారికి అధిక ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు. వివరాలకు 8142538870, 9705385884 ఫోను నంబర్లకు సంప్రదించాలన్నారు.

వీర జవాన్లకు నివాళి

ప్రజాశక్తి -గూడూరు రూరల్: 2019లో పుల్వామా దాడిలో వీర మరణం పొందిన జవాన్లకు బుధవారం గూడూరు జనసేన కార్యాలయంలో ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు జిల్లా జనసేన ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర్ రావు ఈ కార్యక్రమంలో పిఒసీ మోహన్ పట్టణ అధ్యక్షులు ఇంద్రవర్ధన్, స్వరూప్, మనోజ్ కుమార్, అవినాష్, సాయి, శివ, వసంత్ పాల్గొన్నారు.

కోట : పుల్వామా ఘటనలో వీర మరణం పొందిన సైనికులకు సేవలను ఎన్‌బికేఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి ఆర్మీ, నేవీ కాడేట్లు గుర్తు చేసుకుంటూ వారికి సంఘీభావంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల డైరెక్టర్ డాక్టర్ వి.విజయ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. దేశ సేవలో వీర మరణం పొందిన సైనికులు, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎన్‌సిసి నేవీ,ఆర్మీ క్యాడెట్లు, సైనికుల సేవలను త్యాగాలను స్మరించుకుంటూ విద్యానగర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్‌సిసి ఆఫీసర్లు లెఫ్టినెంటు మాధవయ్య, సబ్ లెఫ్టినెంట్ మల్లికార్జున రెడ్డి, శోభారాణి ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

క్యాంపస్ : పుల్వామాలో భారతీయ సైనికులపై జరిగిన దాడిలో మరణించిన వీరసైనికులను స్మరించుకుంటూ బుధవారం విశ్వవిద్యాలయం భారతమాత విగ్రహం ఎదుట ఉప కులపతి ఆచార్య జిఎస్సార్ కృష్ణమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ రమాశ్రీ, వేదాంత విభాగం అధ్యక్షులు సతీష కె.ఎస్, సాహిత్య విభాగ ఆచార్యులు డాక్టర్ బలిచక్రవర్తి, విశ్వవిద్యాలయంలోని ఇతర ఆచార్యులు, ఉద్యోగులు, విద్యార్థులు శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ ప్రగతి విద్యా నికేతన్ లో బర్డ్స్ డే

ప్రజాశక్తి -కోట : కోట మండలంలోని శ్రీ ప్రగతి విద్యానికేతన్ పాఠశాలలో బుధవారం బర్డ్స్ డేను పాఠశాల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రకాల పక్షుల రూపంలో దుస్తులు ధరించి ఆటపాటలతో అలరించారు. ఒక్కొక్క విద్యార్థి ఒక్కొక్క పక్షి ప్రాముఖ్యత గురించి వివరించారు. అనంతరం విద్యాసంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ మాట్లాడుతూ ప్రకృతి సమతుల్యత కోసం సృష్టిలోని ప్రతి జీవరాశిని పరిరక్షించుకోవాలని తెలిపారు. వాతావరణ కాలుష్యం, సెల్ టవర్ రేడియేషన్ వల్ల చాలా పక్షి జాతులు అంతరించి పోతున్నాయని వీటి నివారణకు తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థుల్లో సామాజిక చైతన్యం పెంపొందించేందుకు ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పక్షుల గురించి చక్కగా వివరించిన విద్యార్థులను, తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విద్యాసంస్థల ఛైర్మన్ పసుపులేటి కిషోర్ అభినందించారు.

ఉద్యాన రైతులకు వివిధ సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి - బాలాయపల్లి : ఉద్యాన పంటల రైతులకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని మన్నూరులో కలెక్షన్ సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా మామిడి పూత ఆలస్యం అవుతోందని దీనికి కారణం పగలు ,రాత్రి ఉష్ణోగ్రతల మధ్య తేడా 10 – 12 డిగ్రీలు కంటే ఎక్కువగా ఉన్నప్పుడు పూత వస్తుందని, కానీ ప్రస్తుతం పగలు,రాత్రి ఉష్ణోగ్రతల మధ్య తేడా 10 డిగ్రీల కంటే తక్కువగా ఉండడం వల్ల పూత రావడం ఆలస్యం అవుతోందన్నారు. పూత రావడానికి , ఇతర పురుగు తెగుళ్ల సమస్యలు నివారించడానికి సలహాలు సూచనలు ఇచ్చారు. ఉద్యాన రైతులకు ఎన్నో రకాల సంక్షేమ పథకాలు వున్నాయని వాటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన అధికారి ఆనంద్ రెడ్డి, ఆర్‌బికె సిబ్బంది నరసింహ, హేమంత్, రైతు సంఘం కార్యకర్తలు కిషోర్, రైతులు పాల్గొన్నారు.

డిఎస్‌పి ఉమామహేశ్వర్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



ప్రజాశక్తి- శ్రీకాళహస్తి, బుచ్చినాయుడు కండ్రిగ: సాధారణ బదిలీలలో భాగంగా గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ లో డీఎస్పీగా పని చేస్తున్న బి.ఉమామహేశ్వర్ రెడ్డి శ్రీకాళహస్తి డీఎస్పీగా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఈయన అనంతపురం జిల్లా , సత్యసాయి పుట్టపర్తి జిల్లాలో సెబ్ డీఎస్పీగా బాధ్యతలు నిర్వర్తించి, గుంటూరు వెస్ట్ సబ్ డివిజన్ నుంచి బదిలీపై శ్రీ కాళహస్తి డీఎస్పీగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే తన ప్రథమ కర్తవ్యం అని, రాబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎలాంటి శాంతి భద్రతల సమస్యలు తలెత్తనీయకుండా, చట్ట ప్రకారం స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా చూస్తామన్నారు. త్వరలో జరగనున్న మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలకు కట్టు దిట్టమైన భద్రతను కల్పిస్తూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా చూస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఒన్‌టౌన్ సిఐ నరసింహారావు , టుటౌన్ సిఐ మల్లికార్జున్ , రూరల్ సిఐ అజయ్ కుమార్, బి యన్. కండ్రిగ సిఐ శ్రీ హరి , బియన్. కండ్రిగ ఎస్ఐ నరసింహం , తొట్టంబేడు ఎస్ఐ రాఘవేంద్ర, ఇతర సిబ్బంది పుష్పగుచ్చం ఇచ్చి స్వాగత పలికారు.

తాగునీటి పైపులైనుకు మరమ్మతులు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్: స్థానిక షాపు వీధిలో సిమెంటు రోడ్డు పక్కన మరమ్మతులు గురై మురికి నీరు... తాగునీటి పైప్ లైన్ లో కలుషితమవుతోందని దీనికి మరమ్మతులు చేయాలని కోరుతూ రెండు రోజుల క్రితం 'ప్రజాశక్తి'లో వార్త ప్రచురితమైంది. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించారు. బుధవారం సంబంధిత సిబ్బంది పిలిచి మరమ్మతులు చేయాలని ఆదేశించారు. మరమ్మతు గురైన పైపు లైన్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు. సమస్య పరిష్కారమైనందుకు స్థానికులు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

తాగునీటి పైపులకు మరమ్మతులు చేస్తున్న దృశ్యం

శ్రీకాళహస్తిలో వైసీపీకి భారీ షాక్

- ముగ్గురు జడ్పీటీసీలు, మాజీ జడ్పీటీసీ టీడీపీలో చేరిక
- ఆహ్వానించిన చంద్రబాబు

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి : సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న వేళ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో అధికారపార్టీ వైసీపీకి భారీ షాక్ తగిలింది. శ్రీకాళహస్తి జడ్పీటీసీ కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి, తొట్టంబేడు జడ్పీటీసీ పందింటి అర్చనాదేవి, ఏర్పేడు జడ్పీటీసీ తిరుమలయ్య, శ్రీకాళహస్తి మాజీ జడ్పీటీసీ పన్నీరుకాల్వ వెంకటాచలం, అర్చనాదేవి భర్త, మాజీ సర్పంచ్ మునిరత్నం, శ్రీకాళహస్తికి చెందిన వైసీపీ నేత హరినాయుడుతో పాటు మరికొందరు బుధవారం టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో ఉండవల్లిలో ఆ పార్టీలో చేరారు. చంద్రబాబు వీరికి కండువా కప్పి టీడీపీలోకి ఆహ్వానించారు. ఎవరూ ఊహించని విధంగా ముగ్గురు జడ్పీటీసీలు, ఓ మాజీ జడ్పీటీసీ, మాజీ సర్పంచ్ టిడిపిలో చేరడం శ్రీకాళహస్తి నియోజవర్గంలో రాజకీయంగా సంచలనం కలిగించింది. ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి పక్కా ప్రణాళికతో అడుగులు ముందుకు వేసి జడ్పీటీసీలను టిడిపిలోకి తీసుకొచ్చారు. ఇప్పటికే శ్రీకాళహస్తిలో కొన్ని నెలల కిందటే శ్రీకాళహస్తి మాజీ శాసనసభ్యులు ఎస్సీవీనాయుడు, సత్రవాడ మునిరామయ్య వైసీపీ నుంచి టీడీపీలో చేరిన సంగతి తెలిసిందే. ఇప్పుడు అధికార పార్టీకి చెందిన జడ్పీటీసీలు టీడీపీ తీర్థం పుచ్చుకోవడంతో సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీకి ఎదురు దెబ్బ తగలడం తథ్యమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం టీడీపీలో చేరిన జడ్పీటీసీ కాపిరెడ్డి వెంకటసుబ్బారెడ్డి ఉన్నత విద్యావంతుడు. శ్రీకాళహస్తి మండలం ఓబులాయపల్లె ఈయన స్వగ్రామం. మండల వ్యాప్తంగా ఈయనకు బంధుగణం ఉంది. వెంకటసుబ్బారెడ్డి వివాదరహితుడుగా పేరుంది. ఈయన రాకతో శ్రీకాళహస్తి మండలంలో టీడీపీకి మరింత బలం చేకూరనుంది. ఇక తొట్టంబేడు మండలం మాజీ జడ్పీటీసీ పన్నీరుకాల్వ వెంకటాచలం వన్నెకుల క్షత్రియ సామాజిర వర్గానికి చెందిన వాడు. ఈయనకు తొట్టంబేడు మండలంలో వన్నెకుల క్షత్రియుల్లో మంచి పేరు ఉంది. వెంకటాచలంకు తొట్టంబేడు మండలంతో పాటు శ్రీకాళహస్తి, ఏర్పేడు, రేణిగుంట మండలాల్లో బంధుగణం ఉంది. ఇది టీడీపీకి కలసి రానుంది. ఇక తొట్టంబేడు జడ్పీటీసీ అర్చనాదేవి, ఏర్పేడు జడ్పీటీసీ తిరుమలయ్య దళిత సామాజిక వర్గానికి చెందిన వారు. వీరికి కూడా ఈ రెండు మండలాల్లో మంచి బంధుగణం ఉండటంతో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీకి కలసి వస్తుందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. మొత్తానికి వీరి నలుగురి చేరిక శ్రీకాళహస్తి రాజకీయాల్లో పెద్ద సంచలనమే. ఇక సీఐ అంజూయాదవ్ పై న్యాయ పోరాటం చేస్తున్న హరినాయుడు, ఆయన సతీమణి కూడా టీడీపీలో చేరారు. సార్వత్రిక ఎన్నికలు ముంచుకొస్తున్న వేళ శ్రీకాళహస్తిలో వైసీపీకి భారీ షాక్ తగలడంతో వారు దిద్దుబాటు చర్యలు చేపట్టడానికి సమాయత్తమవుతున్నట్లు సమాచారం.

చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

32 మంది సర్పంచ్ లు టీడీపీలోకి..?

శ్రీకాళహస్తి, తొట్టంబేడు, ఏర్పేడు, రేణిగుంట మండలాలకు చెందిన 32మంది సర్పంచులు అతి త్వరలో టిడిపిలో చేరనున్నట్లు విశ్వసనీయంగా తెలిసింది. రేణిగుంట మండలంలో అధికార పార్టీకి చెందిన ఓ ప్రముఖ నేత కూడా ఈ నెలలోనే టిడిపి కండువా కప్పుకోవడానికి సిద్ధమైనట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఈయన టీడీపీలో చేరితే రేణిగుంట మండలంలో ఆ పార్టీ మరింత బలపడుతుందని ఆ పార్టీ నాయకులు అభిప్రాయపడుతున్నాయి. మొత్తానికి సార్వత్రిక ఎన్నికల కోడ్ వచ్చే లోపే వైసీపీ నుంచి మరింత మంది టీడీపీలో చేరడానికి రంగం సిద్ధం చేసుకుంటున్నారు.

ఘనంగా డాలర్స్ గ్రూప్ ఛైర్మన్ కుమార్తె జన్మదినం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత్త డాలర్స్ గ్రూప్ ఛైర్మన్ సి దివాకర్ రెడ్డి కుమార్తె గేహిణి రెడ్డి పుట్టినరోజు వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి గోవిందరాజ స్వామి గుడి ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి గుడి వద్ద బుధవారం భారీ ఎత్తున అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాలర్స్ దివాకర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొన్నారు. ముందు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దివారకర్ రెడ్డి, తన కుమార్తె గేహిణి రెడ్డితో కలిసి అన్నదానం ప్రారంభించారు. సుమారు వెయ్యి మంది పేదలకు, భక్తులకు అన్నదానం చేశారు. ఈ సందర్భంగా దివాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ కుమార్తె పుట్టిన రోజు వేడుకలు ఆర్భాటం లేకుండా పేదలకు కడుపునిండా భోజనం పెట్టడం చాలా సంతోషంగా వుందన్నారు. సాయంత్రం తమ నివాసంలో కేకును కట్ చేసి కుటుంబ సభ్యులు, బంధువులు,స్నేహితులతో కలిసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు దివాకర్ రెడ్డి,స్నేహితులు అభిమానులు పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న డాలర్స్ గ్రూపు ఛైర్మన్ దివాకర్‌రెడ్డి

అందరికీ అందుబాటులో వుంటా: పులివర్తి నాని

ప్రజాశక్తి-తిరుపతి డెస్క్: తాను అందరికీ అందుబాటులో వుంటానని టిడిపి చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని పేర్కొన్నారు. ఆయన ఆధ్వర్యంలో బుధవారం టిడిపి నాయకులు నిర్వహించిన బహిరంగ సభలో మద్ది నాయన పల్లి గ్రామానికి చెందిన 50 కుటుంబాలు వైసీపీ నుంచి టిడిపిలోకి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పెద్దరామాపురం పంచాయితీ, వెంకటరామాపురం నుంచి మద్దినాయినిపల్లి పంచాయితీ, కొత్తవడ్డిపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. పులివర్తి నానికి అడుగడుగునా హారతులు పట్టి గజ మాలలతో సత్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పులివర్తి నాని మాట్లాడుతూ నియోజకవర్గంలో ప్రజలందరూ తనకు సమానమేనని రామారావు అడుగుజాడల్లో నడుస్తున్నానని చంద్రబాబు, లోకేష్ మమ్మల్ని ముందుండి నడిపిస్తున్నారన్నారు. ఏ సమస్య తలెత్తినా అందరికీ అందుబాటులో వుంటానని తెలిపారు. తమ కార్యకర్తలు, కుటుంబ సభ్యుల జోలికి వస్తే తాట తీస్తా అని అన్నారు. ఆక్రమించుకున్న డికేటి భూముల జాబితా తన వద్ద వుందని అధికారంలో కొచ్చిన తర్వాత అందరి సంగతి తేలుస్తానన్నారు. నల్లబండ చెరువు తెగినా పట్టించు కోవడం లేదన్నా రు. మద్దినాయినిపల్లి నుంచి కూనంగిపల్లి రోడ్డు మరమ్మ తులు, పాకాల, గానిగపెంట డబుల్ రోడ్డు పనులు చేపడుతామన్నారు. తుడలే అవుట్ వేసి కోట్లు దోచేశారని విమర్శించారు. ఐదు బ్రిడ్జిలు తెగిపోయినా కళ్లు తెరవలేదన్నారు. వారి సొంత లే అవుట్ లకు తుడా నిధులతో రోడ్లు వేయించుకున్నారన్నారు. ఈ సారి తనను గెలిపిస్తే చంద్రగిరిని అభివృద్ధి చేసి చూపిస్తానని పులివర్తి నాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అనుచరుడు, అత్యంత సన్నిహితుడు ముంగిళిపట్టు రామనాథం కుమారుడు వైసీపీ సీనియర్ నేత విక్రమ్, వార్డు మెంబర్ కుమారస్వామి లతో పాటూ మల్లికార్జున్, చంద్రశేఖర్, రవికుమార్, భాస్కర్, శ్రీనివాసులు ఉదయ్ కుమార్, క్రిష్ణమూర్తి,కిషోర్,బాబీ, జగదీష్, లక్ష్మీపతితో పాటు మరి కొందరు టిడిపిలో చేరారు.

టిడిపిలో చేరిన వైసిపి నాయకులు

'రుణ ఉపశమనం' చట్టం తీసుకురావాలి

రౌండ్ టేబుల్ సమావేశంలో పలువురి ఉద్ఘాటన

ప్రజాశక్తి -సత్యవేడు: రైతులకు కేరళ తరహాలో రుణ ఉపశమనం చట్టం తీసుకురావాలని పలువురు ఉద్ఘాటించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ ఈ నెల16వ తేదీ చేపట్టనున్న భారత్ బంద్ నిర్వహణపై బుధవారం సత్యవేడు సిపిఎం కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. సిఐటియు సత్యవేడు నియోజకవర్గ డివిజన్ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ రైతుల ప్రయోజనానికి తూట్లు పొడిచే విధంగా కేంద్ర ప్రభుత్వ విధానాలు ఉన్నాయన్నారు. ఇందులో భాగంగానే ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ ప్రైవేట్ సంస్థలకు ధారాదత్తం చేయడంలో ప్రభుత్వం ముందుందన్నారు. వివిధ కర్మాగారాల కార్మికులకు కనీస వేతనం చట్టం అమలు కావడం లేదన్నారు. సుప్రీంకోర్టు దీనిపై నిర్దిష్ట తీర్పు చెప్పినా అవి ఆచరణకు నోచుకోవడంలేదన్నారు. అందువల్ల ఈనెల 16వ తేదీన చేపట్టనున్న గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయడానికి అన్ని వర్గాల వారు సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి తరుణ్ కుమార్ మాట్లాడుతూ ఉపాధి హామీలో కూలీలకు 200 రోజులు పని దినాలుగా కల్పించాలన్నారు. రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా సమగ్ర పంటల బీమా పథకాన్ని అమల్లోకి తీసుకురావాలన్నారు. విద్యుత్ చట్ట సవరణ బిల్లులను తక్షణమే ఉపసంహరించుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను కేంద్ర ప్రభుత్వం మానుకోవాలని కోరారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి చంద్రబాబు, మునిచంద్ర, సిఐటియు నాయకురాలు నిర్మల పాల్గొన్నారు.

ఇన్‌స్పైర్ జిల్లా విజేతకు అభినందనలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : జిల్లా స్థాయి ఇన్‌స్పైర్ విజ్ఞాన శాస్త్ర ప్రదర్శన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల శ్రీకాళహస్తిలో ఈ నెల 10, 11వ తేదీలలో నిర్వహించారు. ఈ ప్రదర్శనలో పాల్గొన్న పుత్తూరు మండలం గోపాల కృష్ణాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థిని వి ఆశ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. గైడ్ టీచర్ పిజి విజయ కుమారి బయాలజికల్ సైన్స్ టీచర్ పర్యవేక్షణలో రూపొందించిన వై మై మదర్ లూసింగ్ హర్ టీత్ వైల్ కటింగ్ షాంపూ సాచెట్స్' అనే ప్రాజెక్టుపై దంత క్షయాన్ని నివారించే ఒక సామాన్య పరికరాన్ని గేర్ సూత్రాన్ని ఉపయోగించి తయారు చేసినందుకు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. శ్రీకాళహస్తిలో నిర్వహించిన ప్రదర్శన ముగింపు సభలో ఎమ్మెల్సీ సిపాయి సుబ్రహ్మణ్యం, డీఈవో శేఖర్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థులకు, గైడ్ టీచర్స్‌కు ప్రశంసా పత్రాలు అందించారు. రాష్ట్రస్థాయికి తమ పాఠశాల నుండి ప్రాజెక్టు ఎంపిక అయినందుకు జడ్పీ హెచ్ ఎస్, జికెపురం ప్రధానోపాధ్యాయులు పిఎస్ సుబ్బరాయన్, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్ సమగ్ర శిక్ష సెక్టోరియల్ అధికారి కె ధనంజయ సారధి, ఉపాధ్యాయ బృందం పదవ తరగతి విద్యార్థిని, ఆశ, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు, గైడ్ టీచర్ విజయకుమారి లను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

రాష్ట్ర పోటీకి ఎంపికైన విద్యార్థినిని అభినందిస్తున్న విద్యాధికారులు

స్విమ్స్ విద్యార్థినికి డాక్టరేట్

డాక్టరేట్ పొందిన కుమారి షారున్ ప్రియా అలగ్జాండర్

ప్రజాశక్తి - తిరుపతి: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్సిటీలో బయోఇన్ఫర్మేటిక్స్ విభాగంలో పరిశోధనలు నిర్వహించిన విద్యార్థిని కుమారి షారున్ ప్రియా అలగ్జాండర్‌కి డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పిహెచ్‌డి పట్టాను ప్రదానం చేసినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు రామ్ తెలిపారు. స్విమ్స్ పరిశోధక విద్యార్థిని కుమారి షారున్ ప్రియా అలగ్జాండర్‌కి అల్లైడ్ హెల్త్ సైన్సెస్ విభాగం కింద బయో ఇన్ ఫార్మటిక్స్‌లో ' ప్రొటెన్షియల్ డ్రగ్ టార్గెట్ ఐడెంటిఫికేషన్ అండ్ ఇన్‌హిబిటర్ డిజైన్ ఫర్ హ్యూమన్ బ్రెస్ట్ క్యాన్సర్ త్రూ ట్రాన్స్‌క్రిప్టోమిక్ అనాలసిస్' అనే అంశంపై పరిశోధన నిర్వహించారు. స్విమ్స్ బయో ఇన్ ఫార్మాటిక్స్ విభాగం చీఫ్ గైడ్ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టరు ఎ ఉమామహేశ్వరి పర్యవేక్షణలో కుమారి షారున్ ప్రియా అలగ్జాండర్ సమర్పించిన ఈ గ్రంథాన్ని యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ ఎగ్జామినేషన్ వారు పరిశీలించి పిహెచ్‌డి ప్రదానం చేసినట్లు కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామి నేషన్స్ డాక్టరు వనజాక్షమ్మ అధికారంగా ప్రకటించారు. ఈ సందర్భంగా పరిశోధక విద్యార్థిని కుమారి షారున్ ప్రియా అలగ్జాం డర్‌ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డాక్టరు ఆర్‌వికుమార్, డీన్ డాక్టరు అల్లాడి మోహన్, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టరు రామ్, ఆర్ఎంఓ డాక్టరు కోటిరెడ్డి, వివిధ విభాగాధిపతులు, సిబ్బంది, విద్యార్థినివిద్యార్థులు అభినందనలు తెలిపారు.

రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన చెల్లించాలి

ప్రజాశక్తి - బాలాయపల్లి : రిటైర్మెంట్ బెనిఫిట్స్ త్వరితగతిన చెల్లించాలని ఎస్ టియు జిల్లా అధ్యక్షుడు కోడూరు. రమేష్ బాబు పేర్కొన్నారు. బుధవారం తహశీల్దారు కి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక ,పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. ఈసంద ర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కొరకు1. 12 వ పేటర్ సి లో మధ్యంతర భృతి (ఐఅర్) 30శాతం తక్షణమే చెల్లించాలి. పెండింగు సమస్యలన్ని పరిష్కరించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శునకాల స్వైర విహారం

- పెరుగుతున్న కుక్కకాటు బాధితులు
- స్పందించని అధికారులు - భయం గుప్పెట్లో ప్రజలు

ప్రజాశక్తి - ఓజిలి : గ్రామాన్ని రక్షించే గ్రామ సింహాలే ఇప్పుడు ప్రజల పాలిట మృత్యు సింహాలుగా మారుతున్నాయి. ఏడాదికి సగటున వెయ్యికి పైగా కుక్కకాటు బాధితుల కేసులు పెరుగుతున్నాయి. గుంపులు గుంపులుగా సైర్వ విహారం చేస్తున్న శునకాలను చూసి ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండలంలోని 26 పంచాయతీల పరిధిలోని అన్ని గ్రామాల్లో ప్రతి వీధికి సుమారు ఐదు నుంచి ఆరుకు తక్కువ లేకుండా గ్రామ సింహాలు సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నాయి. గ్రామ సింహాలను నియంత్రించడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సింహాలపై నియంత్రణ లేకపోవడంతో వాటి సంతానం గణనీయంగా పెరుగుతూ భయపెట్టిస్తోందని గ్రామప్రజలు వాపోతున్నారు. ప్రధాన రహదారులపై గుంపులు గుంపులుగా సంచరిస్తున్న శునకాలతో ఎప్పుడు ఏ ప్రమాదం ముంచుకొస్తుందోనని వాహన చోదకు లు, పరిసరాల ప్రజలు భయాందోళన చెందు తున్నారు. మండలంలోని నాలుగు ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో మూడు నెలల వ్యవధిలో సుమారు 250 మందికి పైగా కుక్కకాటుకు గురయ్యారు. పరిస్థితి ఇంతలా ఆందోళన కలిగిస్తున్నా నియంత్రణ చర్యలపై అధికారులు దృష్టి సారించకపోవడానికి గల కారణం ఏమిటని స్థానిక గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో విధులకు వెళ్లేవారు, ఇతరత్రా అవసరాల కోసం ఇళ్ల నుండి బయటకొచ్చే సమయాల్లో పరిస్థితి మరీ దారుణంగా మారుతోందని వాపోతున్నారు. మహిళలు , విద్యార్థులు, చిన్నారులు ఒంటరిగా సంచరిం చేందుకు భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. అధికారులు, నాయకులు స్పందించి శునకాల నివారణకు సత్వర చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఆందోళన కలిగిస్తున్న వీధికుక్కల సంచారం

SRIKALAHASTI MUNICIPALITY
E-Procurement - Tender Notice, Commissioner, Srikalahasti Municipality has invited tender, for the 1 work with Rs.10.70 Lakhs vide Tender Notice
NIT No.24/2023-24, Dated: 13.02.2024
The Municipal Commissioner is empowered either cancellation / postpone/ modification of the tenders further details can be seen at Office Notice Board and 'e' Procurement Market Place @ http://tender.apeprocurement.gov.in
Sd/- M Ramesh Babu
Commissioner,
Srikalahasti Municipality

క్రైం న్యూస్

లారీని ఢీకొన్న మోటర్ బైక్

- ఇద్దరికి గాయాలు - ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి -దొరవారిసత్రం: మండల పరిధిలోని కలకత్తా –చెన్నై జాతీయ రహదారి, నెలబల్లి గ్రామ సమీపంలో ఆగి ఉన్న లారీని ద్విచక్ర వాహనం వెనుక నుండి ఢీకొంది. ఈ ఘటనలో ఒకరికి తీవ్ర గాయాలు కాగా, మరో వ్యక్తి స్వల్ప గాయాలతో బయటపడ్డాడు. సూళ్లూరుపేట మండలం ఇలుపూరు గ్రామానికి చెందిన వంశీ కుమార్, ప్రసన్నలు ఫొటోగ్రాఫ్ మెటీరియల్‌తో నాయుడుపేట వైపు బయలుదేరారు. వీరిద్దరూ నెలబల్లి సమీపంలో ఆగి ఉన్న లారీని అకస్మాత్తుగా వెనుక నుండి ఢీ కొట్టి తీవ్రంగా గాయపడ్డారు. వీరిద్దరికీ స్థానికులు, పోలీసులు సహకారంతో నాయుడుపేటలోని ప్రైవేట్ అంబులెన్స్ ను రప్పించి నాయుడుపేట వైద్యశాలకు తరలించారు. అక్కడ వీరిని పరిశీలించిన వైద్యులు మెరుగైన వైద్యం అందించాలన్న సలహాతో తీవ్ర గాయాలకు గురై అపస్మారక స్థితిలో ఉన్న వంశీ పరిస్థితిని చూసి నెల్లూరు మెడికవర్ కార్పొట్ హాస్పిటల్ కు తరలించారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

వివాహిత అదృశ్యం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ: తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీకి చెందిన మహిళ అదృశ్యం అయిన సంఘటన బుధవారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. వెంకటసుబ్బయ్య, వై సుగుణ దంపతులు తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్నారు. రెండు రోజుల క్రితం తన పెద్ద కుమార్తెకు నిశ్చితార్థం జరిగినా పెళ్లి కుమారుడు వద్దని చెప్పడంతో సుగుణ మనస్థాపానికి గురైంది. ఇంటిలో ఎవరు లేని సమయంలో ఆ మహిళ మెడలో ఉన్న మంగళ సూత్రాలను, చెవికమ్మలను, ఇంటిలో ఉంచి వెళ్లిపోయింది. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులను ఆశ్రయించారు. భర్త వెంకటసుబ్బయ్య ఫిర్యాదు మేరకు తిరుపతి రూరల్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే వర్ధంతి

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : రాపూరు మాజీ ఎమ్మెల్యే , నెల్లూరు మాజీ జెడ్పీ ఛైర్మన్ యల్లసిరి శ్రీనివాసులురెడ్డి (వైఎస్ఆర్) ద్వితీయ వర్ధంతి సందర్భంగా గూడూరు మండలంలోని చెన్నూరులో పలువురు నాయకులు, అభిమానులు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన కుమారుడు యల్లసిరి సుధీర్ కుమార్ రెడ్డి , మాజీ సర్పంచ్ తోడేటి శివకుమార్ , నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి , ఎమ్మార్పీఎస్ నాయకులు గోవిందు శంకరయ్య యల్లసిరి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎంతో మంది రాజకీయ పురోగతికి , పేదల ఉన్నతికి కృషి చేసిన వ్యక్తి అని కొనియాడారు. ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. ఈ సందర్భంగా 'జోహార్ వైయస్ఆర్' అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ మాజీ ఎమ్మెల్యే శ్రీనివాసులురెడ్డి సేవలను స్మరించుకున్నారు. అనంతరం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కటికాల రాఘవేంద్రరావు , ఆటో యూనియన్ ప్రసిడెంట్ బాబు, బొమ్మిశెట్టి ఓబులేశు, యల్లసిరి అభిమానులు, గ్రామస్తులు పా ల్గొన్నారు.

సామూహిక అక్షరాభ్యాసం

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : గూడూరు పట్టణంలోని సరస్వతి శిశు మందిరంలో వసంత పంచమి సందర్భంగా ఆంధ్ర మహిళా మండలి, ఇన్నర్ వీల్ క్లబ్ ఆధ్వర్యంలో చిన్నారులచే సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించారు. విద్యా సామగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా క్లబ్ నిర్వాహకులు విష్ణు వందన మాట్లాడుతూ సరస్వతి పుట్టినరోజు సందర్భంగా చిన్నారులచే అక్షరాభ్యాసం నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రోహిణి , జమున,స్నేహలత రెడ్డి , శశిరేఖ , లక్ష్మి, జయ జ్యోతి పాల్గొన్నారు.

రేణిగుంట : రేణిగుంట మండలంలోని మామండూరు అసమీపంలోని కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం స్కూలులో వసంత పంచమి వేడుక ఘనంగా నిర్వహించారు. బుధవారం మామండూరు కేశవరెడ్డి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో150 మంది చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. బాసర క్షేత్రం నుండి అర్చన చేసిన కుంకుమతో పూజ చేయించి చిన్నారులకు వేదపండితులతో అక్షర స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా కేశవరెడ్డి విద్యాసంస్థల ఫౌండర్ ఛైర్మన్ కేశవ రెడ్డి మాట్లాడుతూ ఇది మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు. జ్ఞానాన్ని సంపాదించడం కోసం మొదట అమ్మవారి ఆశీర్వాదంతో ప్రారంభిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

క్యాంపస్ : శ్రీ వేంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ముందుగా సరస్వతి దేవి ఆరాధన నిర్వహించారు. కులపతులు ఆచార్య రాణీ సదాశివమూర్తి ఆధ్వర్యంలో జరిగిన సమావేశానికి ముఖ్యాతిథులుగా తిరుపతికి చెందిన ప్రముఖ వేద, శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ మద్దూరి ఆంజనేయ సోమయాజీ, శ్రీవారి ఆర్చకులు ప్రముఖ వైఖానసాగమ పండితులు ఏఎస్ గోవింద రాజ దీక్షితులు, ప్రముఖ శాస్త్ర, వేదాంగ పండితులు బ్రహ్మశ్రీ కూచిబట్ల సీతారామాంజనేయఅవధాని పాల్గొన్నారు.

భారతీయ కళల పునరుజ్జీవనకు టీటీడీ కృషి

- టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకరరెడ్డి

ప్రజాశక్తి - క్యాంపస్ : సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా భారతీయ సంప్రదాయ కళలైన సంగీతం, నృత్యం, వాద్యకళలను ప్రోత్సహించేందుకు టీటీడీ ఎంతో కృషి చేస్తోందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు భూమన కరుణాకర రెడ్డి తెలిపారు. టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర సంగీత, నృత్య కళాశాల, ఎస్వీ నాదస్వరం, డోలు పాఠశాల ఆధ్వర్యంలో కళావైభవం పేరిట మూడు రోజుల దక్షిణ భారత సంగీత నృత్యోత్సవం తిరుపతి మహతి కళామందిరంలో బుధవారం ఉదయం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఛైర్మన్ మాట్లాడుతూ సంగీతం, సాహిత్య కళలతోనే మానవ నాగరికత వికసించిందన్నారు. ప్రస్తుతం ఉన్న ఉరుకుల పరుగుల జీవితాల్లో ఒత్తిడి నివారణకు సంగీతం ఎంతగానో దోహదపడుతుందన్నారు. సంగీత, నృత్య కళలను నేర్చుకున్న వారికి ఉపాధి అవకాశాలు తగ్గడంతో ఎక్కువ మంది ఈ కళలను నేర్చుకోవడానికి ముందుకు రావడం లేదన్నారు. ఈ కళలను బతికించుకునేందుకు ప్రజలు ఉపాధి కోసం కాకుండా దైనందిన జీవితంలో ప్రత్యామ్నాయంగా ఉండేలా నేర్చుకోవాలన్నారు. పురాతనమైన ఈ కళలను ప్రోత్సహించేందుకు టీటీడీ కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ సంగీత, నృత్య కళాశాల, నాదస్వర, డోలు పాఠశాలను నిర్వహిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత, ప్రముఖ వయొలిన్ విద్వాంసురాలు కుమారి కన్యాకుమారి, ఎస్వీ వేద వర్సిటీ ఉపకులపతి ఆచార్య రాణి సదాశివమూర్తి, టీటీడీ ముఖ్య గణాంకాధికారి, కళాశాల ప్రత్యేకాధికారి శేషశైలేంద్ర, టీటీడీ విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఉమా ముద్దుబాల పాల్గొన్నారు.

In the Court of the Senior Civil Judge
Court of Nuzvidu
E.P.No.11/2015, O.S.No.630/2009
Margadarsi Chit Fund Pvt. Ltd., Tirupati represented by its Manager/Foreman
...Decree Holder
V/s
G.Haritha & Others ...Judgement Debtors
R-54 Notice to J.Dr No.6
Jd6) P.Subramanyam Reddy S/o P.Ranga Reddy, Flat No.203, 2nd Floor, D-Block, Raghunadha Residency Apartement, Tirupati, CTR Dist., Now: Tirupati Dist.
Please take R-54 notice that the above E.P. is posted to 22.03.2024 for your appearance before the above said Honourable Court at 10.30 A.M., either in person or through an Advocate and raise your objections if any, failing which the case will be decided in your absense, as exparte.
Hearing Date: 22.03.2024
M.RAMESH
Advocate, Nuzvidu